డిపోలో రోడ్డు భద్రతా మహోత్సవాలు

బాలానగర్, జనవరి 25: టీజీఎస్ ఆర్టీసీ కూకట్‌పల్లి డిపోలో రోడ్డు భద్రతా మహోత్సవాలు జరిగాయి. శనివారం కూకట్‌పల్లి డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రతా మహోత్సవాలకు కూకట్‌పల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ)శ్రీనివాసులు, డిపో మేనేజర్ డి.హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎంఎఫ్ రాజేశ్వరీ హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో డ్రైవర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎకరంలో పార్కును తీసుకురండి

మియాపూర్, జనవరి 25: చందానగర్ సర్కిల్ పరిధిలోని అపర్ణా రోడ్‌లో ఎకరానికి పైగా స్థలంలో జీహెచ్ఎంసీ పార్కు నిరుపయోగంగా ఉందని, సుందరీకరించి అందుబాటులోకి తీసుకురావాలని అపర్ణ కమ్యూనిటీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చందానగర్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డిని కోరారు. సర్కిల్ కార్యాలయంలో డీసీని ఫెడరేషన్ అధ్యక్షురాలు కొట్టెపు రాణిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు.

డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు

దుండిగల్,జనవరి25: చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్‌కు చెందిన ఎంబరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,బాచుపల్లిలోని ఆర్టీసీ కాలనీ నుంచి డ్రైనేజీ నీరు నేరుగా మల్లంపేట్‌లోని చెన్నం చెరువులోకి చేరుతుందని, సదరు చెరువు తూము నుంచి మల్లంపేట్‌లోని మాదాసు రామచంద్ర కాలనీ, 294 సర్వే నంబర్ కాలనీలోని ఇండ్లల్లోకి చేరుతుందన్నారు. శనివారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌ను, నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి కోరినట్లు ఆంజేయులు తెలిపారు.

నేడు మెగా వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25:కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్రీ క్యాన్సర్ నిర్ధారణపై మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని వైద్యశాల సీఈవో ఎన్.యోబు, ఎండీ. కమలాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల యాజమాన్యం విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, అపర్ణరావు, ప్రశాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. వివరాలకు 8886987866లో సంప్రదించాలన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మాదాపూర్, జనవరి 25: మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఫర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఐపీఎం డైరెక్టర్, డాక్టర్ శివలీల, డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ విజయ శాంతి, సరితలు హజరై కాలనీ ప్రజలకు బరువు, ఎత్తు, షుగర్, బీపి, టూడి ఇకో పరీక్షలు చేశారు. గోకుల్ ప్లాట్స్ అధ్యక్షుడు సీహెచ్.సాంబయ్య,జి.మాధవి పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెట్లకు ట్రాక్ సూట్ల అందజేత

జాతీయ మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో జిల్లా మాస్టర్స్ అథ్లెట్స్ క్రీడాకారులకు ఆయన ట్రాక్ సూట్లను అందజేశారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కేరళలో నిర్వహిస్తున్న జాతీయ మాస్టర్స్ పోటీల్లో జిల్లా అథ్లెట్స్ ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. జిల్లా నుంచి 23 మంది మాస్టర్స్ పోటీల్లో ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, తదితరులు పాల్గొన్నారు. -కొండాపూర్, జనవరి 25

బుద్ధ పార్క్ ప్రారంభం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,బాచుపల్లిలోని హిల్‌కౌంటి విల్లా ఓనర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బుద్ధ పార్కును మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్పొరేటర్లు ఆగంపాండు ముదిరాజ్,సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్,హిల్‌కౌంటీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. - దుండిగల్,జనవరి 25

నిజాంపేట్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేశాం

ఎమ్మెల్యే వివేకానంద్



నిజాంపేట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి తదితరులు

దుండిగల్, జనవరి 25: మెరుగైన వసతుల కల్పనతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శంగా అభివృద్ధి చేశామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో శనివారం ఆయన మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డితో కలిసి భూగర్భ డ్రైనేజీ, సీసీరోడ్లు,బీటీ రోడ్డు పనులతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాంపేట్ గ్రామ పంచాయతీ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన అనతి కాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కాగా, 13వ డివిజన్‌లోని బాలాజీ వెస్ట్ కాలనీలో రూ.25 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, 7వ డివిజన్‌లో ఆకృతి అపార్ట్‌మెంట్ వద్ద రూ.26 లక్షలతో సీసీ రోడ్డు, 11వ డివిజన్ కేటీఆర్ కాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 30వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ ధనరాజ్, కార్పొరేటర్లు ప్రణయ, రవికిరణ్, కొలన్ మీనా సునీల్‌రెడ్డి, రాఘవేంద్ర రావు,బొర్రా దేవిచందు, గాజుల సుజాత, ఆవుల పావని జగన్, చిట్ల దివాకర్, కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్‌రెడ్డి,సయ్యద్ సలీం, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మహిళా నాయకురాలు అర్పిత ప్రకాశ్ పాల్గొన్నారు.

'దుండిగల్'ను మరింత అభివృద్ధి చేస్తాం..

రానున్న రోజుల్లో దుండిగల్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం దుండిగల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుంకరి కృష్ణవేణికృష్ణతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. దుండిగల్ మున్సిపాలిటీ, 18వ వార్డు కౌన్సిలర్ పల్పనూరి మౌనిక విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన ఐదేండ్లలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి కృష్ణ సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు,బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి,కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ, బెంబడి వనిత బుచ్చిరెడ్డి,నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాచారం సునీత మురళి యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు భీమ్‌రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్‌రెడ్డి,సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి,హనుమంతరావు, కృష్ణారెడ్డి, యాదయ్య, రాజిరెడ్డి, మల్లేశ్, జంగారెడ్డి, మహేశ్, రాజుగౌడ్, పద్మారెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు మణిశేఖర్, కామేశ్, సోమరాజు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైతేనే గుర్తింపు

కుత్బుల్లాపూర్: నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించినప్పుడే అసలైన గుర్తింపు ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజాప్రతినిధులను సన్మానించారు. కమిషనర్ శ్రీహరి, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, వైస్ చైర్మన్ గంగయ్యానాయక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కొంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శనివాసం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ.2.79 కోట్ల వ్యయంతో బీటీరోడ్లు, సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, వర్షపు నీరు నాలా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్యనాయక్‌తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. - కుత్బుల్లాపూర్, జనవరి25

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్‌లో మందలపు రోజాదేణి చారిటబుల్ ట్రస్ట్, రెనోవా వైద్యశాలల ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంపును ఎమ్మెల్యే కృష్ణారావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని పాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ట్రస్ట్ చైర్మన్ మందలపు సాయిబాబాచౌదరి, డాక్టర్ ప్రసన్న గోరే, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శ్యామలరాజు, సొసైటీ అధ్యక్షుడు యేరా నాగేశ్వర్‌రావు, రత్నాకర్, నవీన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

సంకల్ప్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దబుద్దుల సతీశ్‌సాగర్ ఆధ్వర్యంలో కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 140 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ సమానమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిగమించేలా తనవంతు నిర్విరామంగా కృషి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మధు, మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. - కుత్బుల్లాపూర్,జనవరి25

తాగునీటి పైప్‌లైన్ పనుల పరిశీలన

దశాబ్దాలుగా బస్తీ,కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే దక్కుతుందని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట పరిధి చైతన్య బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న మంచినీటి పైప్‌లైన్ పనులను స్థానిక నేతలతో కలసి శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, గరిగే తుకారాం, జిల్లా బాబురావు, అయిలయ్య, కె.శ్రీనివాస్, ఇనుగంటి రాజు, జైరాజ్, అనంతగౌడ్, రాము, కుమార్, నరేష్, గోపాల్, వినోద్, కోటి తదితరులు పాల్గొన్నారు. - మూసాపేట, జనవరి25

అతిమధురం సంగీత మాధుర్యం

కళాకారులు శ్రీవేంకటేశ్వరస్వామి స్వరార్చనతో అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శనివారం స్వరార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాధురి శ్రీనాథ్ శిష్య బృందంతోపాటు అన్నమాచార్య బావనా వాహినికి చెందిన పలువురు విద్యార్థులతో కలిసి మహ గణపతిం, చక్కని తల్లికి ఛాంగుభళా, మాధవా కేశవా, చూడరమ్మ సతులాల, ఇట్టి ముద్దులాడి, తిరు తిరు జవరాల,శ్రీమన్నారయణ, అమ్మమ్మా వంటి సంకీర్తనలకు సంగీత మాధుర్యాన్ని ప్రదర్శించగా.. తబలాపై రూపేంద్ర, వయోలిన్ ఆనంద్‌లు సహకారం అందజేశారు. - మాదాపూర్, జనవరి 25

'ఎంఎల్ఆర్ఐటీ'లో ఇన్నోవేషన్ ఛాలెంజ్ అండ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2కే25

ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులతో కేసీ. చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.శ్రీనివాస్‌రావు తదితరులు

దుండిగల్,జనవరి 25: దుండిగల్‌లోని మర్రిలక్ష్మన్‌రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలకు చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్(సీఐఈ)హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్(హెచ్ఎస్) విభాగం సహకారంతో శనివారం ఇన్నోవేషన్ ఛాలెంజ్ అండ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2కే25ను విజయవంతంగా నిర్వహించింది.200మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అభివృద్ధి చేసిన 40కిపైగా వినూత్న ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఇందులో సూక్ష్మ ప్రాజెక్టులు,డిజైన్ ఆలోచనలు వంటివి ఉన్నాయి. ముఖ్యఅతిథిగా భారత ప్రభుత్వంలోని ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ గ్రేడ్-1 మాజీ అసిస్టెంట్ డైరెక్టర్, రిటైర్డ్ ఐఈడీఎస్ అధికారి కేసీ.చౌదరి హాజరై మాట్లాడారు. ఎంఎల్ఆర్ఐటీ కళాశాల కార్యదర్శి,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన ఆవిష్కరణల విషయంలో ఆసక్తి చూపాలన్నారు. ప్రిన్సిపాల్ డా,కే.శ్రీనివాస్ రావు,ఐక్యూఏసీ డీన్ డా.రాధికాదేవి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా.సీహెచ్.అచ్చిరెడ్డి,సీఐఈ కో-ఆర్డినేటర్లు డా.వై.బలరాం, డా.మొనజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఎక్స్‌పోలో విజేతలకు రూ.18వేల చొప్పున నగదు బహుమతులను అందజేశారు.

నిత్యావసరాల పంపిణీ

మియాపూర్, జనవరి 25: కొండాపూర్ 8 పటాలం కమాండెంట్ సన్నీ, అసిస్టెంట్ కమాండెంట్ సీతారాంల ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద సొసైటీ ఛైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ అండ్ ఓల్డేజ్ హోమ్‌లో వృద్ధులు అనాథలకు నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. ఏ కంపెనీ యాన్యువల్ రిఫ్రెషర్ కోర్సులో కంపెనీ సిబ్బందితో కలిసి వాటిని పోలీసు అధికారులు అందించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహరాజు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టాలి

మాదాపూర్, జనవరి 25: క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టాలని, సరైన వ్యాక్సిన్‌ను రూపొందించడంతోనే సాధ్యమని డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ వద్ద శనివారం ఎక్స్ పో గెలాక్సియా ఆధ్వర్యంలో గి గుడ్ యాక్ట్ 2025 పేరుతో వాకథాన్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ వేణు గోపాల్ విచ్చేసి ఎక్స్‌పో గెలాక్సియా ఫౌండర్, డైరెక్టర్ రేఖా ముఖర్జీతోపాటు నిర్వాహకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే తరిమికొట్టాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని షావోలిన్ మాస్టర్ సుబ్బు ధర్మా అన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంఎన్‌సి కంపెనీలకు చెందిన ఐటీ ఉద్యోగులు, టెలికాం ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. రోషిణీ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన సభలతో అర్హులకు దక్కని న్యాయం

దుండిగల్, జనవరి 25: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ప్రజాపాలన సభల్లో అనేక అవకతవకలు జరిగాయని సీపీఎం బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మొత్తం 33వ డివిజన్లల్లోని కేవలం 10శాతం మంది పేద ప్రజలకే నిజాంపేట్‌లో ఇండ్లులేని వారికి లిస్టులో పేర్లు వచ్చాయన్నారు. వెంటనే అర్హులైన పేద ప్రజలను గుర్తించి,ప్రభుత్వ సంక్షేమపథకాలల్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద ప్రజలను సమీకరించి నిజాంపేట్ మున్సిపల్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తండా-1లో పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణికృష్ణ

దుండిగల్, జనవరి 25: దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు తండా-1లో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బంజారా భవనం, రూ.18 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం దుండిగల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణికృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. గాగిల్లాపూర్ గణేష్‌నగర్ కాలనీలో రూ.23లక్షలతో సీసీ రోడ్డు, రూ.22 లక్షలతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు, దుండిగల్ తాండాలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, గాగిల్లాపూర్(దుండిగల్) తండా- 2లో రూ.20 లక్షల వ్యయంతో సీసీరోడ్డు, రూ.35లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ, రూ.5 లక్షల వ్యయంతో మహిళా భవనం, రూ.5లక్షల వ్యయంతో గ్రేవీయార్డ్ సుందరికీరణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ కొర్ర శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు,సుధాకర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీబాయి,వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్,రవీందర్‌నాయక్,జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడుతాయి

సీఎంఆర్ పాఠశాల డైరెక్టర్ పి.స్నితిజా రెడ్డి

జీడిమెట్ల, జనవరి 25: సాహస క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతాయని సీఎంఆర్ పాఠశాల డైరెక్టర్ పి.స్నితిజా రెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పైపులైన్ రోడ్డులోని సీఎంఆర్ పాఠశాలలో శనివారం పారా సెయిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్క్వాడ్రన్ లీడర్ ఎస్.పి.ఎస్ కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమెతోపాటు పాఠశాల హెచ్ఎం బి.ఉమాదేవి శర్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. కేవలం విద్యా ప్రక్రియలో మాత్రమే కాకుండా విద్యార్థులు సర్వతో ముఖంగా తీర్చిదిద్దటంలో మా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వీకుల గొప్పదనం తెలిసేలా పిల్లలను పెంచాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

కొండాపూర్, జనవరి 25: నేటి తరం పిల్లలు తల్లిదండ్రుల కంటే తాతయ్య, అమ్మమ్మల దగ్గర గడపాలని, అప్పుడే పూర్వీకుల గొప్పదనం అర్థమవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శనివారం ఏర్పాటు చేసిన ఇనిజ్‌మెటిక్ బ్లూ హ్యూస్ పేరిట ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పురాతన పుస్తకాలను కాపాడుకుని వాటిని భావితరాలకు అందించాలని, కానీ అలా చేయలేకపోతున్నామన్నారు. ప్రదర్శన రెండు రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థుల్లో ఆసక్తి పెరిగేలా బోధన సాగాలి

విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేలా బోధన జరిగితే ఉత్తమ ఫలితాలుంటాయని జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ సూచించారు. మఖ్దూంనగర్ భగత్‌సింగ్‌మార్గ్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ చైర్మన్ బిర్రు ఆంజనేయులు నేతృత్వంలో శుక్రవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డితో కలిసి సీఐ వేడుకలు ప్రారంభించారు. సాంకేతిక అంశాలను ఇష్టపడి చదివితే తప్పనిసరిగా ఉన్నత స్థానాలకు చేరి కలలు సాకారం అవుతాయన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకోగా.. విజేతలకు బహుమతులు అందజేశారు. ట్రస్మా ప్రతినిధులు, నేతలు వెంకటేశ్, వినోద్‌జాదవ్, దయాకర్, రసీద్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, ఆంజనేయులు, ప్రవీణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు ఫాతిమా, ప్రశాంతి, కృష్ణవేణి, మహేశ్వరి, సాజిత పాల్గొన్నారు. – జగద్గిరిగుట్ట, జనవరి 25

జర్నలిస్టుల పేరుతో ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25:జర్నలిస్టుల పేరుతో సామాన్యులను ఇబ్బందిపెడితే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం జర్నలిజం వృత్తిని అప్రతిష్టపాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావుకు కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ నేతలు వినతిపత్రం అందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా... జర్నలిస్టుల పాత్ర కీలకమైందని, కొత్త ధోరణిలతో కొందరు విలువలు మసకబారే విధంగా ప్రవర్తిస్తున్నారని, సామాన్యులకు అండగా నిలవాల్సినవారే ఇబ్బందులు గురి చేస్తున్నారని, జర్నలిస్టుల ముసుగులో బోర్ల దగ్గర, సామాన్యులు ఇండ్లు కట్టుకుంటే వారిని డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకుడు గడ్డమీది బాలరాజు, ఆర్‌కె.దయాసాగర్,తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, ఎంఏ.కరీమ్, నవీన్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, వేణుమాదవ్, నాగరాజు, క్రాంతి, గంగరాజు, మహేశ్, హరిబాబు తదితరులు ఉన్నారు.

జగద్గిరిగుట్టలో ఇంజనీరింగ్ అధికారుల పరిశీలన

జగద్గిరిగుట్ట, జనవరి25: ప్రతిపాదిత మౌలిక వసతుల కోసం జగద్గిరిగుట్టలో శనివారం ఇంజనీరింగ్ డీఈ రూపాదేవి, ఏఈ తిరుపతి పరిశీలన చేపట్టారు. మఖ్దూంనగర్ నుంచి హెచ్ఎండీఏ భూమి మీదుగా గాంధీనగర్ వరకు లింక్ రోడ్డు నిర్మాణానికి ఎంపీ ఈటల రాజేందర్, మున్సిపల్ అధికారులకు వినతులు అందాయి. జగద్గిరినగర్ కమ్యూనిటీ హాల్‌లో అదనపు ఫ్లోర్లు నిర్మించాలని స్థానికులు కోరారు. ఆయా ప్రాంతాలను పరిశీలించిన అధికారులు ప్రతిపాదనలతో కూడిన అంచనాలు రూపొందిస్తామని డీఈ తెలిపారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్‌యాదవ్, గండిరాజు, సత్యనారాయణ, ముత్యాలు, గోవర్ధన్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client **SMT.VENIGALLA VIJAYALAKSHMI,** W/o. Late Dr. Ramakrishna Prasad states that my client is the absolute owner and peaceful possessor all that the land admeasuring Ac. 1.11 gts. in Survey No. 463, 468, 469, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. General Power of Attorney cum Agreement of Sale Doc. No. 6608/2003, Dated 23-07-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 2.21 gts. in Survey No. 463, 468, 469, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. General Power of Attorney cum Agreement of Sale Doc. No. 6609/2003, Dated 23-07-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 1.11 gts. in Survey No. 463, 468, 469, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. General Power of Attorney cum Agreement of Sale Doc. No. 6610/2003, Dated 23-07-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 24.23 gts. in Survey No. 463, 468, 469, 470, 473, 440, 441, 446, 447 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7008/2003, Dated 04-08-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 8.02 gts. in Survey No. 438, 443, 444, 463, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. Sale Deed Doc. No. 7010/2003, Dated 04-08-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 10.16 gts. in Survey No. 442, 443, 444, 445, 446, 463, 468, 469, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. Agreement of Sale cum General Power of Attorney vide Doc. No. 7075/2003, Dated 07-08-2003 Regd. at SRO Sangareddy, land extent of Ac. 7.21 gts. in Survey No. 463, 468, 469, 470, 473 of Chitkul Village, Patancheru Mandal, Sangareddy and having purchased the same through Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7494/2003, Dated 18-08-2003, Dated 04-08-2003 Regd. at SRO Sangareddy and enjoying the peaceful possession till to date.

My client while going to Registration Office, Sangareddy from her house 19-12-2024 and after crossing the main entrance of gated community besides the botanical garden Road on 19-12-2024 at about 11.00 a.m. along with a cover of **original Documents** i.e., Regd. General Power of Attorney cum Agreement of Sale Doc No. 6608/2003, Dated 23-07-2003, 6609/2003, Dated 23-07-2003, 6610/2003, Dated 23-07-2003 Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7008/2003, Dated 04-08-2003, Regd. Sale Deed Doc. No. 7010/2003, Dated 04-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney vide Doc. No. 7075/2003, Dated 07-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7494/2003, Dated 18-08-2003 all are Regd. at SRO Sangareddy on 19-12-2024 at about 11.00 a.m. they were fell down from my client's car while she is on the way to Registration Office, Sangareddy from her house and may be fallen after crossing the main entrance of gated community besides the botanical garden Road. After reaching the Registration Office, Sangareddy that my client has noticed that **original Documents** i.e., Regd. General Power of Attorney cum Agreement of Sale Doc No. 6608/2003, Dated 23-07-2003, 6609/2003, Dated 23-07-2003, 6610/2003, Dated 23-07-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7008/2003, Dated 04-08-2003, Regd. Sale Deed Doc. No. 7010/2003, Dated 04-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney vide Doc. No. 7075/2003, Dated 07-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7494/2003, Dated 18-08-2003 all are Regd. at SRO Sangareddy cover was lost and my client suspecting that it might be fallen on the way to Registration Office, Sangareddy and my client has searched for the documents and but the documents were not traced out. Hence, my client came to the confirmation that her Original Documents i.e., Regd. General Power of Attorney cum Agreement of Sale Doc. No. 6608/2003, Dated 23-07-2003, 6609/2003, Dated 23-07-2003, 6610/2003, Dated 23-07-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7008/2003, Dated 04-08-2003, Regd. Sale Deed Doc. No. 7010/2003, Dated 04-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney vide Doc. No. 7075/2003, Dated 07-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7494/2003, Dated 18-08-2003 all are Regd. at SRO Sangareddy were lost. My client has already lodged a complaint before P.S. Gachibowli and paid challan through Mee-seva vide No. 152024012514054 06468, Dated 24-01-2025.

Anybody who find the Original Documents i.e., Regd. General Power of Attorney cum Agreement of Sale Doc. No. 6608/2003, Dated 23-07-2003, 6609/2003, Dated 23-07-2003, 6610/2003, Dated 23-07-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7008/2003, Dated 04-08-2003, Regd. Sale Deed Doc. No. 7010/2003, Dated 04-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney vide Doc. No. 7075/2003, Dated 07-08-2003, Regd. Agreement of Sale cum General Power of Attorney Doc. No. 7494/2003, Dated 18-08-2003 all are Regd. at SRO Sangareddy may please to return the same to the undersigned within 7 days and in the event of misusing the said Original Sale Deeds illegally by anybody that they will be subjected to prosecution under criminal and civil law.

G.N. SATYANARAYANA, Reg. No. (680/1991)
B.HARI BABU, N.SUDHARANI, PADMA POLIRATHI, Advocates
Flat No. 101, First Floor, A.S. Raju Nagar Kaman, KPHB Main Road, Kukatpally, Hyderabad-500 072, **9246100703 / 9618117703.**

PUBLIC NOTICE

This is to inform the General Public at large that our client **Sri. ANJI REDDY KATA,** S/o. Sri. Srinivas Reddy Kata, aged about : 38 years, Occ: Employee, R/o. H. No. 11-71, H. Nidamanuru, Prakasham District-523183, Andhra Pradesh State, is intending to purchase the below mentioned **SCHEDULE PROPERTY, from Sri. VAKA SUPENDRA REDDY,** S/o. Sri. Vaka Chandrasekhar Reddy, aged about: 30 years, Occ: Business, R/o. Reddy Bazar, Chandrapadu, Prakasham District-523263, Andhra Pradesh State, for valid consideration and paid substantial amounts towards part of the total sale consideration, in respect of the Schedule Property.

If any Person/s, Institution/s, Financial Institution/s, Bank/s etc., having any kind of right, title, interest, claims or objections of what so ever nature, over the Schedule mentioned Property may contact the undersigned with written representation along with all the original documentary evidence within seven days, from the date of publication of this notice, failing which our client shall presume that there are no claims, objections, litigations of what so ever nature and will proceed further and get the sale deed executed and registered in respect of the Schedule mentioned property, either in their names or in the names of their nominees.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the Open Plot bearing Nos 12 and 13 Part, admeasuring 200-00 Sq.Yds, or 167.20 Sq.Mtrs, in Sy. No. 100/Part, situated at Nizampet Village and Gram Panchayat (Presently under the limits of Nizampet Municipal Corporation), Bachupally Mandal (Formerly under Quthbullapur Mandal limits), Medchal-Malkajigiri District, Telangana State, situated within the limits of Registration District : Medchal-Malkajigir and SRO : Quthbullapur and bounded as under: North : Plot No. 11, South: Plot No. 13 Part, East:25'-00" Wide Road, West: Plot Nos. 19 & 20

S & H Law Advisors
B. HARINATH RAO, N. SRIDEVI, Advocates,
Flat No. 620, Gyandeep Towers, Opp. More Super Market, Moosarambagh, Malakpet, Hyderabad - 500 036 (TS) Mob. No. 9849888058, 040-24558058 (O)